


## రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే భయం

- ఏంజియు విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు
-అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణచలేరు
-ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

2

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 06 సెప్టెంబర్ 2026 పేజీలు:16



# అసెంబ్లీకి రండీ.. లెక్కలు తేల్చుకుందాం...!

- లేదా సిరిసిల్ల, సిద్దిపేట ల్లో ఎక్కడైనా సిద్ధం
- సీఎం రేవంత్ రెడ్డి
- నకిరేకల్ వేదికగా బి ఆర్ ఎస్ కు బహిరంగ సవాల్
- రూ. 340 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- 100 పడకల ఆసుపత్రి ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 5: (ప్రజా జ్యోతి ప్రజా ప్రతినిధి )**

నకిరేకల్ :గత పదేళ్ల మీ అవినీతి పాలన, మూడేళ్ళ మా ప్రజా పాలన లో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు అసెంబ్లీకి రావాలని, లేదా సిద్దిపేట సిరిసిల్లలో ఎక్కడైనా చర్చకు తాను సిద్ధం అంటూ నకిరేకల్ వేదికగా బి ఆర్ఎస్ అగ్ర నాయకులకు సవాల్ విసిరారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. నకిరేకల్ పట్టణంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన - ప్రగతి వికాస సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా పట్టణం లో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం రూ.340 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు బలమైన జిల్లాగా, నకిరేకల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా అభివర్ణించారు.

మిగతా 2 లో

# అసెంబ్లీకి రండీ... లెక్కలుతేల్చుకుందాం....!

మొదటిపేజీ తరువాయి

2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్‌లో జరిగిన సభకు భారీగా ప్రజలు తరలివచ్చారని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన ఏ ఒక్క పథకాన్నీ తమ ప్రభుత్వం రద్దు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ కింద రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని చెప్పారు. రైతుల కోసం గత 30 నెలల్లో రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, ఇందుకోసం ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు సీఎం తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.యువత కోసం పలు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేశామని, గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ పదవుల్లో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.48 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణను గత పాలకులు దోచుకున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ, సంక్షేమ పథకాల అమలుపై తమ ప్రభుత్వ పనితీరును గత ప్రభుత్వంతో పోల్చి చూడాలని ఆయన సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే భయం.

మొదటిపేజీ తరువాయి

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):**

నకిరేకల్ పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను ఏబీవీపీ విద్యార్థి నాయకులు అడ్డుకుంటారనే భయంతోనే మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని ఏబీవీపీ తీవ్రంగా మండిపడింది.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల కోసం విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఏబీవీపీ గొంతును పోలీసుల చేత అరెస్టులతో నొక్కేయాలని చూస్తే అది ప్రభుత్వ భ్రమ మాత్రమేనని హెచ్చరించింది.ప్రశ్నించే విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం చేతగానితనానికి నిదర్శనం.. విద్యార్థుల హక్కుల కోసం ఎన్ని నిర్బంధాలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని వారు స్పష్టం చేశారు.అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరనీ అణచివేత పెరిగే కొద్దీ విద్యార్థి ఉద్యమం మరింత ఉధృతమవుతుందని వారన్నారు.అరెస్ట్ అయిన వారిలో మోహన్,అజయ్,సతీష్ ఉన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

**గరిడేపల్లి,సెప్టెంబరు 5 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి స్థానిక న్యూ జనరేషన్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పూర్వ రాష్ట్రపతి,భారత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ అవుల నరసింహరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం విద్యార్థు లు తమ ఉపాధ్యాయులను శాలువాలు,పూలమాలల తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అవుల నరసింహరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, క్రమశిక్షణ,నైతిక విలువలతో కూడిన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యమని అన్నారు.రాధాకృష్ణన్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శ్రీలత, సుధారాణి,లక్ష్మి,అనూష, స్వాతి,స్వప్న, మనీషా,ఉపేంద్ర, హలీమా, జాస్మిన్, దీప్తి, సిబ్బంది నరేందర్,అనిల్,రాణి, నవనీతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరబోయిన రవి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):**


అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని వెంపటి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదరబోయిన రవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరమైన రవి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేసింది అన్నారు. రాష్ట్రంలో పేదలు తిండి కోసం ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు.

### ప్రభుత్వానికి రుణపడి ఉంటాం స్మార్ట్ కార్డులు పొందిన లబ్ధిదారులు






గత కొన్నేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం కూడా అందిస్తుందని పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఏర్పుల మహేష్, పులిగుజ్జ నరసయ్య, మూరగుండ్ల వీరయ్య, సింగిల్ విండో



డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యామగాని బిక్షం, కొండ వెంకన్న,భాష బోయిన వెంకన్న, కొండ వెంకన్న, పూల్లూరు రమేష్,దేవరపు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ కార్డులు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్డుల పంపిణీ తో అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరబోయిన రవి, వార్డు సభ్యులు ఏర్పుల మహేష్, పుల్లూరు సాయమ్మ, పులిగుజ్జ నరసయ్య, మూరగుండ్ల వీరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, మాజీ సర్పంచ్ లు అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య,కొండ వెంకన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యామగాని బిక్షం, భాష బోయిన వెంకన్న, కొండ వెంకన్న, పూల్లూరు రమేష్,దేవరపు రమేష్, డీలర్లు అబ్బ గాని రాణి, పుల్లూరు వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అజోల్లా సాగుపై రైతులకు అవగాహన

**గరిడేపల్లి, సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

అజోల్లా సాగు ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించా రు.గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో (సిహెచ్ఎస్ డి)సెయింట్ థెరిస్సా కాలేజ్ ఫర్ ఉమెన్,ఏలూరు విద్యార్థినులు, శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే),గడ్డిపల్లి ఆధ్వర్యంలో రావే లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు.అజోల్లాను వరి వంటి పంటల్లో జీవ ఎరువుగా వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంచడంతో పాటు రసాయన ఎరువుల వినియోగా న్ని తగ్గించుకోవచ్చని వివరించా రు.పశువులకు అజోల్లాను పోషకాహారంగా అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలిపారు.ఆధునిక, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



# హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు

## - ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరు: కాసాన సతీష్

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని గ్రామ శాఖ కార్యదర్శి కాసాన సతీష్ అన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళనలకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను శనివారం ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అరెస్టులతో ఉద్యమాలను అణచలేరని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, జాప్యం చేస్తే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ముందస్తు అరెస్టులతో బీఆర్ఎస్ శ్రేణులను భయపెట్టలేరని కాసాన సతీష్ పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీను, ఉద్యమకారులు ధర్నా ప్రవీణ్, మహమ్మద్ రఫీ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే జలీల్, జానీ మియా, శ్రీరాముల శేషు, బడుగుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# మండల అధ్యాపకుడికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**మునగాల సెప్టెంబర్05(ప్రజజ్యోతి):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న మునగాల మండలం, రేపాల గ్రామానికి చెందిన అర్థశాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ సోమపంగు రమేష్ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్ లో ఈరోజు ఈ అవార్డును తీసుకున్నారు ఎంపికైన వారికి



ప్రశంసా పత్రం, శాలువా మరియు పదివేల రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో ఈ అవార్డు ఎంపికకు అనేక ప్రమాణాలు పాటిస్తారని ఉదాహరణకు విద్యార్థులు ఉత్తీర్ణత శాతం, డిగ్రీ అనంతరం వారి విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు, వారు సాధించిన విజయాలు, అవార్డు గ్రహీత రచించిన గ్రంథాలు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పత్రికల్లో ప్రచురింపబడిన వ్యాసాలు, పెటెంట్లు కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్, కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం, స్వచ్ఛభారత్ పర్యావరణ పరిరక్షణ, చెట్లను నాటించడం మరియు ఇతర బాధ్యతలు ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అవార్డు సాధించిన డాక్టర్ రమేష్ ను రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ అభినందించారు. అలాగే మాది ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అభినందించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి పేదరికంతో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని తెలియజేశారు. విద్యతోనే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలుసుకొని విద్యాభివృద్ధిలో అనేక మైలురాళ్లను అధిగమించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ సోమపంగు రమేష్ తెలియజేశారు.



# ఉపాధ్యాయులే సమాజ వికాసానికి మూలస్తంభాలు



## - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్

## - వైవీ దాసేశ్వర రావు



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

సమాజ వికాసానికి, భావి భారత పౌరులను తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులే మూలస్తంభాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను అధ్యాపకులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని సూచించారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రమకు దక్కిన సత్కారం..

## - శెట్టి రజనికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు

**- రెండు దశాబ్దాల విద్యాబోధనకు గుర్తింపు..**

**- కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం**



**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న శెట్టి రజని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని




స్వీకరించారు. అత్యుత్తమ విద్యాబోధన, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా రజనికి ఈ అవార్డు లభించింది. గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఆమె ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావకాశాల వైపు నడిపిస్తూ, వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు, వారిని లక్ష్యసాధన దిశగా ప్రోత్సహిస్తూ రజని చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రజని మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లి తమ లక్ష్యాలను సాధిస్తూ జీవితంలో స్థిరపడటంలో ఉపాధ్యాయుల బోధన, మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. తనకు లభించిన ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందన్నారు. రజనికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత తదితరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రజని కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాజ్ఞానం తో మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది గురువే

**- ఎమ్మెల్సీ శంకర్ నాయక్ టీచర్స్ డే సందర్భంగా**

**ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):**
విద్య జ్ఞానంతో మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం మిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి వెలిగించి ఘనంగానివాళులర్పించారు. అనంతరం పాఠశాలఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడారు. "గురుర్ బ్రహ్మ, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకాన్ని ప్రస్తావిస్తూ, గురువు దేవుడితో సమానమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, హెడ్‌మాస్టర్ లాలునాయక్, ఉపాధ్యాయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 5వ వార్డు ఇన్‌చార్జి కేతావత్ జవహర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, కొండా లక్ష్మణ్, ప్రవీణ్, బొంగర్ల వినోద్, వేణు, సైదులు, అభి, శివ, దైద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



## - విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయడమే ఉపాధ్యాయుల బాధ్యత
## - సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: ప్రిన్సిపాల్ వాణి.

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో విశేషంగా కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు కవిత, సునీతలను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరినీ సైతం సత్కరించి వారి సేవలను అభినందించారు. కార్యక్రమానికి ముందు భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలో జ్ఞానంతో పాటు విలువలు, క్రమశిక్షణ, నైతికతను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటే ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, ఉపాధ్యాయులు సునీతతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

## - బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల కేంద్రం ఏర్పాటు



**దేవరకొండ, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గం పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మహిళల ఉచిత రొమ్ము క్యాన్సర్ల పరీక్ష కేంద్రం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని చందంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ జ్వాల నరసింహ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్, ఉమ్మడి చందంపేట మండలం మాజీ ఎంపీపీ లోకసాని తిరుపతన్న, డిండి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి, మాజీ జడ్పిటిసి సలహాదారులు మోహన్ కృష్ణ, మాజీ ఎంపీపీ నున్సవాత్ పార్వతీ - చందు నాయక్, పోలేపల్లి సర్పంచ్ శ్రీను, పార్వతీ దేవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు



హరీష్ వంగల, మరియు ఆర్.కె. ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి విచ్చేసిన ముఖ్య అతిథులను బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించేందుకు ఈ ఉచిత స్క్రీనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, నోముల మహేష్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, జవహర్ లాల్, ఘనపురం శంకర్, నరసింహ, విజయ్, బాలాజీ, అరుణ్, వెంకటేష్, కోటేష్, హరిబాబు, జగన్, శరత్, శ్రీను, వెంకులు, తిరుపతి రెడ్డి, దినేష్, ఉప సర్పంచ్ రమేష్ తదితర స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ, జయంతిని పురస్కరించుకొని నిర్వహించేఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది ద్దడంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు, బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగడానికిఅవసరమైన మార్గనిర్దేశంచేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో పనిచేస్తున్నఉపాధ్యాయుల బాధ్యత మరింత గొప్పదన్నారు.ఎందుకంటే ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబంఎదుగుతుంది.ఒక బాలిక ఉన్నతంగా ఎదిగితే ఒక తరం మారుతుంది.విద్యావంతురాలైన ఒక మహిళ సమాజాన్ని మార్చగలదన్నారు .అందుకే ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి బాలికలో నేను ఒక భవిష్యత్తు డాక్టర్‌ను, ఇంజనీర్‌ను, ఉపాధ్యాయురాలిని, శాస్త్రవేత్తను, పోలీస్ అధికారిణిని, ఐఏఎస్ అధికారిణిని, ప్రజాప్రతినిధిని చూడాలనుకుంటున్నాను అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తు



కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ ధర్మా నాయక్,కౌన్సిలర్ ద్రైద సోమ సుందర్, పాఠశాలఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత సమస్యలను పరిష్కరించాలి

## - ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నాయకత్వంలో విద్యార్థులు, యువత సమస్యలపై శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి కాలనీలో గల పార్టీ కార్యాలయంలో విద్యార్థులు,యువతతో సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పార్టీ కార్యాలయం నుంచి భారీగా బైక్ ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు యువత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నావిద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువనాయకుడు నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎండి.ఇలియాస్ ఖాన్,అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ఎండి.మగ్దుంపాషా,ఎండి.మాజీద్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, యర్రమళ్ళ దినేష్,పి సి కె ప్రసాద్,పార్టీ నాయకులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడవసారి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మేడి కృష్ణ మాదిగ

**ఆత్మకూర్ (ఎస్),సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి):**



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మేడి కృష్ణ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్ అబ్బోజు ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మండల ఇంచార్జ్ యాలమర్తి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మేడి కృష్ణ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి మాజీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా దళిత సమాజంలో ఎన్నో సంవత్సరాలుగా అంతర్గతంగా పేరుకుపోయిన అసమానతలు క్రమంగా తొలగిపోయాయని అన్నారు నూతన మండల కమిటీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మేడి కృష్ణ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షునిగా, వీరమల్ల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా, బొల్లెపాక మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి గంగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా నవిల వెంకటేష్ మాదిగ, ఎడవల్లి నరేందర్ మాదిగ, బొడ్డు వేణు మాదిగ, కోశాధికారిగా నాగరాజు మాదిగ, ఆరంభ పృథ్వీరాజ్ మాదిగ, కార్యదర్శిగా, ములకలపల్లి వెంకన్న మాదిగ, బొలెపాక అంజి మాదిగ, కుసనపెల్లి దామోదర్ మాదిగ, సాయ కార్యదర్శులుగా, యాదయ్య మాదిగ బొజ్జ నరేష్ మాదిగ పుల్లూరి మహేష్ మాదిగ, బచ్చల గురు సాయి మాదిగ ఇరుగు కృష్ణ మాదిగ కలకోట్ల సతీష్ మాదిగ ఎన్నికయ్యారు.

# కస్తూరిబా పాఠశాల రహదారికి మహర్దశ

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు వెళ్లే రహదారిలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్నా శ్రీనివాస్తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రహదారి నిర్మాణంతో పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జానకిరాంరెడ్డి అక్రమ అరెస్ట్ దుర్మార్గం

## - సూర్యాపేట జిల్లా ప్రయోజనాల కోసం పోరాడుతుంటే అరెస్ట్ చేస్తారా?

## - బేషరతుగా విడుదల చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నకిరేకల్ పర్యటన నేపథ్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 45 రోజులుగా శాంతియుతంగా నిరసనలు చేపడుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరాంరెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్‌చెన్నై బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగా కొనసాగించాలన్నది జిల్లా ప్రజలు, యువత సుదీర్ఘంగా చేస్తున్న న్యాయమైన డిమాండ్ అని అన్నారు. జిల్లా భవిష్యత్తు,రాబోయే తరాల అభివృద్ధి కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న ఉద్యమకారులను ముందస్తు అరెస్టుల పేరుతో అడ్డుకోవడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత పారిశ్రామిక,ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని సంకినేని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం,అధికార పార్టీకి చెందిన కొందరు పెద్దలు తమ అనుచరుల వ్యక్తిగత ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం అలైన్‌మెంట్ మార్పునకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం అలైన్‌మెంట్ మార్చే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని సంకినేని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి చేపడుతున్న న్యాయమైన పోరాటానికి బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే ఆరుట్ల జానకిరాంరెడ్డిని విడుదల చేయాలని,ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న వారిపై ముందస్తు అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ముక్తాపూర్‌లో గురుభక్తి చాటిన గ్రామస్తులు

## - గురువులకు ఘన సత్కారం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో దాతలు సన్న నర్సింహ యాదవ్, ఇటమోని నరేందర్, నక్కల రాజిరెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి గురుభక్తి చాటారు. ఉపాధ్యాయులను సన్మానించే గ్రామస్తుల సంస్కారం అభినందనీయమని హెడ్‌మాస్టర్ పంతులు మధుబాబు అన్నారు. పాఠశాలకు భవిష్యత్తులో సహకరించేందుకు యువ బృందం ముందుకు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ అధ్యక్షురాలు మునుకుంట్ల హర్షిత గౌడ్, నాయకులు సప్పిడి శేఖర్ రెడ్డి, బండారు శేఖర్ రెడ్డి, జక్కల ఐలయ్య, శ్రీరాం పాండు, శ్రీరాం మధు, జక్కల శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్-9 లిఫ్ట్ పనుల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ భరఖత్‌గూడెం వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి పర్యటన

**కోదాడ,నడిగూడెం, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



మండలంలోని భరఖత్‌గూడెం వద్ద జరుగుతున్న ఆర్-9 లిఫ్ట్ పనులను రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆదివారం పరిశీలించనున్నారు. లిఫ్ట్ పనుల పురోగతిని పరిశీలించి, పనుల పరిస్థితిపై సంబంధిత అధికారులతో చర్చించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, గతంలో వివిధ హోదాల్లో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు ఉదయం 10:30 గంటలకు భరఖత్‌గూడెం వద్ద హాజరుకావాలని పార్టీ నాయకులు కోరారు. మంత్రి, ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు, పజాప్రతినిధులు సమయపాలనతో హాజరై సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ బాకీ కార్డులు



**గరిడేపల్లి,సెప్టెంబరు 05 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ గరిడేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు బాకీ కార్డుల పంపిణీ చేపట్టారు. మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ హామీల అమ లు తీరును వివరించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్య క్షుడు గుగులోతు కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా అనేక హామీలు అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు రూ. 2,500,పింఛన్లు రూ. 6 వేలకు పెంపు,తులం బంగారం తదితర హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తామని,హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. సాగర్ ఆయకట్టుకు సాగునీరు యథావిధిగా కొనసాగించాలని, రైతుల సమస్యలపై కూడా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న,పెండెం వీరయ్య గౌడ్,సింగిల్ విండో మాజీచైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకట రమ ణారెడ్డి,కల్మలచెరువు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను,కొత్తగూడెం సర్పంచ్ సుధా నాగరాజు, అధికార ప్రతినిధి రామ్ సైదులు, పెండెం ధనయ్య,రాజమల్లు సతీష్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ,పెండెం ధనయ్య గౌడ్,రాజమల్లు, నగేష్, వేణు, వెంకటేష్, లింగయ్య, సతీష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులను వంచించింది

## - ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్





**హాలియా,సెప్టెంబర్5(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు,యువత, నిరుద్యోగులను దగా చేసిందని ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా,శాసనసభ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు విద్యార్థులు, యువకులు,నిరుద్యోగులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు రామాలయం నుండి బస్టాండ్ వరకునిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు నెలకు రూ. 4,000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని,అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా నిరుద్యోగ భృతి చెల్లించకపోగా,ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీని పక్కనబెట్టారని మండిపడ్డారు. అంతేకాకుండా,విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేస్తామని చెప్పి హామీని నీరుగార్చారని విమర్శించారు. విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదని తెలిపారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో విద్యార్థులు,యువత అగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం కూడా మనజాలలేదని,కాంగ్రెస్ తీరుపై యువత తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని హెచ్చరించారు. ఇచ్చి నెరవేర్చని హామీలపై భవిష్యత్తులో విద్యార్థి లోకం, నిరుద్యోగులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంచందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య, నల్లగొండ సుధాకర్,వర్ర వెంకటరెడ్డి,బాబురావు నాయక్, సురభి రాంబాబు నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో మిన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - కన్నులపండువగా హాలియాలో ఉట్టి పండుగ

## - వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి




**హాలియా,సెప్టెంబరు5(ప్రజా జ్యోతి)**

స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి నిర్వహించిన వేడుకలు అత్యంత ఆధ్యాత్మిక శోభతో,ఉత్సాహపూరిత వాతావరణంలో వైభవంగా సాగాయి.ఈ వేడుకలకు హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ధరించిన రాధాకృష్ణుల వేషధారణలు, ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే పోటీ అత్యంత కోలాహలంగా సాగింది.ఈ పోటీల్లో విజేతగా నిలిచి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేసి,అభినందించారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చెరుపల్లి ముత్యాలు,మహమ్మద్ మజాహర్ మొహినుద్దీన్, ఎడవల్లి రంజిత్,ప్రసాద్ నాయక్, నిర్వహణ కమిటీ సభ్యులు కట్టెబోయిన సైదులు యాదవ్, గోవిందు యాదవ్,కొండల్,కిలారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలి

## - జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి

**గరిడేపల్లి, సెప్టెంబరు 5 (ప్రజా జ్యోతి):**


ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఏఐటీయూసీ నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో మహాసభల గోడ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ, సంఘటితఅసంఘటిత కార్మి కుల సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులు గా తీసుకురావడాన్ని ఆయన విమర్శించారు.కార్మికుల హక్కు లను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని కోరారు.మహాసభ లకు మండలంలోని కార్మికులు, వివిధ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు ఆనందరావు, గుగులోతు రవినాయక్,గుర్రం రమేష్,మచ్చ సుగుణ, సుబ్బయ్య,ఆంజనేయులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.




# పల్లెల్లో మొదలైన బోనాల సందడి

## - గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచి

**చింతపల్లి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి)**




తెలంగాణ రాష్టంలో ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో ఘనంగా జరుపుకునే బోనాల పండుగ.ఈ పండుగను రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకునే విశిష్టమైన పండువగా చెప్పుకోవచ్చు. అదే తరహాలో సర్పంచులు గెలిచిన తర్వాత వచ్చిన మొదటి బోనాల పండుగ కావడంతో సర్పంచులు కొత్త ఉత్సాహంతో గ్రామస్తులకు అందుబాటులో ఉండి పండగ కార్యములు చూసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారుఅయితే నేడు జరుపుకోబోయే బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండగని పురస్కరించుకుని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం

## - ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి:

## - బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, నడిగూడెం,సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి విద్యార్థులు, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కోదాడ బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం నుంచి రంగ థియేటర్ వరకు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు రాక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన నియామకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఘనతగా ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవా చేశారు.విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసి ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.





# సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో ఉద్యోగుల సాధన సభ

## - సూర్యాపేట నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,విశ్రాంత ఉద్యోగులు తరలిరావాలి

## - తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా నాయకుల పిలుపు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న లక్ష మంది ఉద్యోగుల సాధన సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగుల సాధన సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.అనంతరం సమితి బాధ్యులు దున్న శ్యామ్, తంగెళ్ల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సాధన సభకు సూర్యాపేట జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, అధికారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలపై స్పందించి,రాష్ట్ర ఐక్య కార్యాచరణ సమితి నాయకులతో చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని వారు కోరారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు రేపాక లింగయ్య, నాయిని ఆకాష్‌వర్మ, డాక్టర్ బట్టు గోపి, జి. వెంకటయ్య, బి. శ్రీనాథ్, వలిగొండ కృష్ణ, కొంపల్లి మాత్యగిరి, ఎం. సైదులు, రాంపల్లి శ్రీను, దాసరి వెంకన్నతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఉద్దోజు శ్రీనివాసాచారి

**చింతలపాలెం, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సూర్యాపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చింతలపాలెం మండలం దొండపాడు ఎస్సీ కాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు ఉద్దోజు శ్రీనివాసాచారి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు బోధనా రంగంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తించిన ప్రభుత్వం.. ఈ అవార్డుకు ఎంపిక చేసింది. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీనివాసాచారి తన పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల సంఖ్యను 45కు పెంచారు. తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ, దాతల సహకారంతో అవసరమైన వసతులు సమకూర్చారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక ట్యూషన్లు నిర్వహిస్తూనే, మరోవైపు క్రీడల్లోనూ వారిని ప్రోత్సహిస్తున్నారు. కథల పుస్తకాల పఠనంతో విద్యార్థుల్లో భాషా వికాసానికి ఆయన చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు వరించింది. అదే విధంగా వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చింతలపాలెం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బొల్లవరపు శ్రీనివాసాచారి (ఎస్ఏ-గణితం), తమ్మవరం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన గండికోట పవన్ కుమార్ (ఎస్ఏ-ఫిజికల్ సైన్స్)లకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# విజ్ఞాన బాట చూపేవారే ఉపాధ్యాయులు

## - పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి, వారిని విజ్ఞాన బాటలో నడిపించే వారే ఉపాధ్యాయులని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## నకిరేకల్ నియోజకవర్గంలో సీఎం సభ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హౌస్ అరెస్ట్

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

పలు శుభకార్యాలకు వెళ్లాలంటూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం పోలీసుల మధ్య కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. చిరుమర్తి లింగయ్య ససమెరా అంటూ.. కట్టంగూర్ లోని తన కార్యకర్త చనిపోయాడంటూ చెప్పారు. అయినప్పటికీ పోలీసు వారికి తన వాహనాన్ని కి సంబంధించిన తాళం చెవిని మరియు ఫోను సైతం అందజేసినప్పటికీ పోలీసులు వారిని వెనుకకు మళ్లించి తన ఇంటిలో హౌస్ చేశారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ సంధ్యారాణి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):**




తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ విద్యారంగంలో అంకితభావంతో, నిబద్ధతతో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రిన్సిపాల్ సంధ్యారాణి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. శనివారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ, పాఠశాల అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్న ప్రిన్సిపాల్ సంధ్యారాణి సేవలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆమెకున్న అంకితభావం, విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఈ పురస్కారం నిదర్శనమని పలువురు అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## కోర్టును ఆశ్రయించిన తప్పని తిప్పలు - భూమికి రక్షణ కల్పించాలని జక్కా రామ్‌రెడ్డి వేడుకోలు

**చింతపల్లి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 117లో ఉన్న 6 ఎకరాల 27 గుంటల భూమికి సంబంధించి వివాదంపై న్యాయం చేయాలని కోరుతూ పోలీస్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.రాంరెడ్డి గత సంవత్సరం క్రితం అంటే 2025 మే 20న కొందూరు జగన్మోహన్ వద్ద కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జక్కా రామ్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది స్థానిక వ్యక్తులు కావాలని తమపై దౌర్జన్యంగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ విలేకరులతో చెప్పొకొచ్చారు.ఇదే విషయంపై దేవరకొండ కోర్టు ఆశ్రయించగా భూమికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్స్ ఉండటంతో కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు.ఇదే విషయంపై పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. దీంతో తమకు భద్రత లేకుండా పోయిందని,ఎలాంటి మోసపూరితంగా భూమిని కొనుగోలు చేయలేదని భూమి యజమాని జగన్మోహన్ ఇష్టపూర్వకంగా అమ్మడంతోనే నేను కొనుగోలు చేశామని రాంరెడ్డి గుర్తు చేశారు.భూమికి సంబంధించిన పత్రాలు, కోర్టు ఆదేశాలను అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జక్కా రామ్‌రెడ్డి కోరారు. ఈ వివాదంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



## గురకను నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదం - గురక వైద్య నిపుణుడు మేరెడ్డి సురేష్ రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

గురుక సాధారణమైనది గా భావించి నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గురకను తేలికగా తీసుకోవద్దని ప్రారంభం లోనే తగిన చికిత్స తీసుకుంటే గుండె ప్రమాదం నుండి తప్పించుకోవచ్చునని ప్రముఖ గురక వైద్య నిపుణుడు మేరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో గురక రావడం వల్ల తలెత్తే ప్రమాదాలపై రైస్ మిల్లర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బిజీ జీవితంలో అధిక శ్రమ చేయడం వల్ల నిద్రలేమితో అనేకమంది సతమతమవుతూ రాత్రి సమయాల్లో గురకతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన ఆహారం తీసుకోకపోవడంతో పాటు సరైన శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల ఈ గురక సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. నిద్రలో శ్వాస కోశ నాళాలు మూసుకుపోవడం వల్ల స్లీప్ అప్నియాకు దారితీస్తుందన్నారు. దీని అశ్రద్ధ చేయకుండా ప్రారంభంలోనే అత్యాధునిక వైద్య చికిత్స ద్వారా దీనిని తగ్గించవచ్చు అన్నారు. సుమారు 300 మంది గురక సమస్యతో బాధపడుతున్న వారు ఈ అవగాహన సదస్సులో పాల్గొని తమ సమస్యలను వివరించారు.




హైదరాబాదులోనీ గచ్చిబౌలిలోని తమ క్లినిక్ లో ఆత్యాధునిక వైద్య పద్ధతుల ద్వారా ఈ గురక సమస్యను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్, కుందూరు వెన్నెల రెడ్డి, కడియాల రామకృష్ణ, బీరవోలు ఉజ్వల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు

## - విద్యార్థుల అభ్యున్నతికి చేసిన సేవలకు గుర్తింపు

**గరిడేపల్లి,సెప్టెంబరు 05 (ప్రజా జ్యోతి):**



మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రశంసాపత్రాలు అందుకు న్నారు. గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పీజీ సీఆర్టీ భౌతిక శాస్త్రం అధ్యాపకురా లిగా పని చేస్తున్న సుహాసిని, రేగులగడ్డ తండా ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పి.వీరారెడ్డి, పొనుగోడు జడ్పీ హెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్న ముత్తినేని కోటేశ్వరరావు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ డంతోపాటు,విద్యాభివృద్ధికి చేసిన సేవలు,అంకితభావాన్ని గుర్తించి వీరిని ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈ ఓ పానుగోతు చత్రు నాయ క్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించా రు.ఉపాధ్యాయుల కృషి, అంకితభావం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ పురస్కారం మండలంలోని ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.

# రామన్నపేట మండలానికి విద్యుత్ వరం

## - మునిపంపులలో రూ.3.62 కోట్లతో నూతన సబ్ స్టేషన్


## - సీఎం రేవంత్ రెడ్డి చే వర్చువల్ శంకుస్థాపన

**రామన్నపేట, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. గ్రామంలో రూ. 3 కోట్ల 62 లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసినట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.

### స్థలదాతకు అభినందనలు

ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన పల్లివాడ గ్రామానికి చెందిన గంగుల నర్సిరెడ్డి కుమారుడు గంగుల వెంకట రాజిరెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.4 ఫీడర్లు వేలాది మందికి ప్రయోజనం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సబ్ స్టేషన్ నుండి మునిపంపుల, దుబ్బాక, పల్లివాడ, కక్కిరేణి అనే 4 ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నారు. దీని వల్ల 1546 వ్యవసాయ, 2400 గృహ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందనుంది. అంతేకాకుండా ఎన్నారం, ఇస్కిళ్ల సబ్ స్టేషన్లపై లోడ్ తగ్గి ఆ ప్రాంత వినియోగదారులకు కూడా మెరుగైన విద్యుత్ అందనుందని తెలిపారు.



సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్,
33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రము
గ్రా॥ మునిపంపుల మం॥ రామన్నపేట జి॥ యాదాద్రి భువనగిరి
శంఖుస్థాపన తేది. 05-09-2026
-: శంఖుస్థాపకులు :-
గౌ॥మాన్యశ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు పురపాలక శాఖామాత్యులు
-: సభాధ్యక్షులు :-
గౌ॥శ్రీ వేముల వీరేశం గారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యులు, నకిరేకల్ నియోజకవర్గం
-: విశిష్ట అతిథులు :-
గౌ॥శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఆర్థిక, ప్రణాళికా, విద్యుత్తు శాఖామాత్యులు
గౌ॥శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, చైర్మన్ తెలంగాణ శాసన మండలి
గౌ॥శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, తెలంగాణ రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి., వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖామాత్యులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు
గౌ॥శ్రీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నలమాద గారు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి మరియు ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు
గౌ॥శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు & భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు
-: గౌరవ అతిథులు :-
గౌ॥శ్రీ బీర్ల అయిలయ్య గారు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు, ఆలేరు
గౌ॥శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు, భువనగిరి
గౌ॥శ్రీ నెల్లికంటి సత్యం గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥శ్రీ తీన్మార్ మల్లన్న గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥శ్రీ బొడ్డుపల్లి వెంకటేశం గారు, సర్పంచ్, మునిపంపుల
-: ప్రత్యేక ఆహ్వానితులు :-
గౌ॥శ్రీ జితేష్ వి. పాటిల్ గారు, ఐ.ఎ.ఎస్. సి.ఎం.డి. టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్
గౌ॥శ్రీ అనురాగ్ జయంతి గారు, ఐ.ఎ.ఎస్. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, యాదాద్రి భువనగిరి
గౌ॥శ్రీ యు. బాలస్వామి గారు, చీఫ్ ఇంజనీర్ రూరల్ జోన్, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్
శ్రీ డి.ఎస్. మల్లిఖార్జున గారు, డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్, చౌటుప్పల్
శ్రీ కె. సురేష్ గారు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్, యాదాద్రి భువనగిరి
-: స్థల దాత :-
గౌ॥శ్రీ గంగుల వెంకట రాజి రెడ్డి గారు
తండ్రి : నర్సింహ రెడ్డి గారు

# ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత

**నల్గొండ సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి ):**

గుర్రంపోడు మండలం లోని లక్ష్మీ దేవి గూడెం గ్రామానికి చెందిన జెల్ల చామయ్య కుటుంబ సభ్యులకు, బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ సిబ్బంది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి, రూ.50000/- చెక్కును ఏరియా మేనేజర్ రాము, బ్రాంచ్ సిబ్బంది మాలతి, జానయ్య, నరేష్, అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ లో గోల్డ్ లోన్ తీసుకుంటే కేవలం 399/- రూ,, కి 50000/- రూపాయలు కవరేజ్ గల లైఫ్ ఇన్సూరెన్స్ ఉందని. కస్టమర్ కి ఏదైనా కారణం వలన మరణం (ఆక్సిడెంట్ ప్రమాదం జరిగిన లేదా అనారోగ్యం మరణించిన ) మా బజాజ్ గోల్డ్ లోన్ లో ఇన్సూరెన్స్ కవరేజ్ మొత్తం లోన్ లో కానీ నామినీకి గాని క్లెయిమ్ సెటిల్ అవుతుందని" తెలిపారు. ఇప్పటి వరకు నల్లగొండ బజాజ్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ద్వారా నాలుగు కుటుంబాలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి అండగా నిలిచిందని బ్రాంచ్ సిబ్బంది తెలిపారు.



# రాధాకృష్ణన్ ఆశయాలే ఉపాధ్యాయులకు స్ఫూర్తి

## - విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే గురువుల బాధ్యత

## - మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి



**గరిడేపల్లి,సెప్టెంబరు 5(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యా రంగానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతను పెంపొందించాలని సూచించారు.ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా కృషి చేయాలని ప్రసన్న కుమారి అన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించ డమే ఉపాధ్యాయుల నిజమైన బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థు లు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయుల సేవల ను కొనియాడుతూ విద్యార్థులు ప్రసంగా లు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్, శైలజ,డా.కందుల శివకృష్ణ,డాక్టర్ శ్రవణ్‌కుమార్,దామ్లా,వీరభద్రం, మల్లికార్జున్ రెడ్డి,అనిల్,శ్రీను,నవాబ్, ప్రమీల,శేఖర్,రాజేశ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీల జెండాలు మోసుడు కాదు.. జాతి జెండా పట్టాలి

## - మాదిగ జాతి ఐక్యత కోసం ఉద్యమిద్దాం.

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**
పార్టీల జెండాలు మోస్తూ రాజకీయ నాయకుల వెంట తిరగడం మాత్రమే కాదు.. మాదిగ జాతి భవిష్యత్తు కోసం గళమెత్తి, హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని మాదిగ మేధావులు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ఏవైనా.. జాతి ప్రయోజనాల విషయంలో మాత్రం మాదిగ సమాజం ఒక్కతాటిపై నిలవాలని స్పష్టం చేశారు.

### ఐక్యతే మన అసలైన బలం

సమాజంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్న మాదిగలు తమ హక్కులు, అవకాశాల కోసం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ పదవులు, పార్టీ విభేదాల కోసం జాతి ప్రయోజనాలను పక్కన పెట్టడం సరికాదని పేర్కొన్నారు. జాతి అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

### యువత ముందుకు రావాలి

మాదిగ సమాజ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆర్థికాభివృద్ధి దిశగా యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మాదిగలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమస్యలపై చర్చించి, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపట్టాలని అన్నారు.

### పార్టీ ఏదైనా.. జాతి ప్రయోజనం ఒక్కటే

రాజకీయంగా ఎవరి ఆలోచనలు వారివైనా.. మాదిగ సమాజ హక్కుల విషయానికి వస్తే అందరూ ఒకే




మాటపై నిలవాలని నాయకులు సూచించారు. "పార్టీల జెండాలు మోసేందుకు కాదు.. మన జాతి భవిష్యత్తు కోసం పోరాడేందుకు ముందుకు రావాలి. మన మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ఐక్యతను కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు.మాదిగ సమాజంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందే వరకు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందే వరకు, యువతకు మెరుగైన అవకాశాలు లభించే వరకు, సామాజిక న్యాయం సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఐక్యంగా నిలిస్తేనే హక్కులు సాధించగలం.. సంఘటితంగా పోరాడితేనే భవిష్యత్తును మార్చగలం మేల్కొనండి మిత్రమా..

# నీళ్లు,నిధులు,నియామకాలు హక్కుల సాధనే లక్ష్యం

## - ఎంపల్ల పురుషోత్తం రెడ్డి..

**నల్గొండ సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి ):**
ఎందరో అమరుల బలిదానాలు, ప్రజల పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని, నీళ్లు, నిధులు, నియామకాలు, ఉచిత విద్య, ఉపాధి, నాణ్యమైన ఉచిత వైద్యం, సమానత్వం, సమాన హక్కుల కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, అయితే రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడంలో పోటీపడుతున్నారనే విమర్శలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామిక శక్తులన్నీ



ఏకమై నూతన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 32 ప్రజాసంఘాలతో తెలంగాణ జేఏసీ పునర్నిర్మాణం చేసి ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 32 ప్రజాసంఘాల ప్రతినిధులు ఏకమై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను సమన్వయం చేస్తూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపల్ల పురుషోత్తం రెడ్డి ని జిల్లా చైర్మన్గా ఎన్నిక రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ నిర్ణయమని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక శక్తులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ నాయకులు పైళ్ల మన్మధరెడ్డి, రిటైర్డ్ టీచర్ యానాల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముచ్చపోతుల వెంకన్న, గంధం అశోక్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను, వేల్పుల వెంకన్న, బహుజన సమాజ్ పార్టీ నాయకులు వేముల సహదేవుడు, చింతపల్లి సైదులు, తెలగమల్ల యాదగిరి, శనగోని సత్తయ్య, తందు పున్నయ్య, సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ భూమి రిపోర్టర్ వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులతోనే సమాజ సమూల మార్పు సాధ్యం

## - సూర్యాపేటను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలుపుదాం
## - నా ప్రస్థానానికి,ఎదుగుదలకు గురువులే పునాది
## - గురుపూజోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్







**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

సమాజంలో బలమైన మార్పు తీసుకురావడంతో పాటు ఉత్తమ రాష్ట్రాన్ని,దేశాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు.ఉపాధ్యాయుల ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు అవార్డులు,ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తన జీవిత ప్రస్థానంలో గురువులు అందించిన మార్గదర్శకత్వాన్ని కలెక్టర్ గుర్తుచేసుకున్నారు.

### పుట్టినరోజు నుంచే బడి ప్రయాణం

తన బాల్యం,విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకున్న కలెక్టర్ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మాలేగావ్ తాలూకా సౌందనే గ్రామంలో తాను పుట్టి పెరిగినట్లు తెలిపారు.తన తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులేనని, దీంతో తన బడి ప్రయాణం పుట్టినరోజు నుంచే ప్రారంభమైందని చెప్పారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన అక్షరాభ్యాసం సాగిందన్నారు.అనంతరం సాతారాలోని సైనిక్ పాఠశాలలో విద్యాభ్యాసం, ఇంజినీరింగ్, ఆపై యూపీఎస్సీ ప్రస్థానంలో తనకు మార్గనిర్దేశం చేసిన గురువులను కలెక్టర్ స్మరించుకున్నారు.సివిల్ సర్వీసుల్లోకి వచ్చిన అనంతరం జాతీయ పరిపాలనా శిక్షణ సంస్థలోని గురువులతో పాటు, తాను పనిచేసిన సమయంలో సీనియర్ అధికారులు,జూనియర్ సహాయకులు,పర్యవేక్షకులు,వివిధ శాఖల అధికారుల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు.వారి మార్గదర్శకత్వమే తన ఎదుగుదలకు పునాదిగా నిలిచిందన్నారు.

### ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు

సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల్లో కొన్ని పరిమితులకు లోబడి ప్రశంసా పత్రాలు అందజేస్తుంటారని కలెక్టర్ తెలిపారు. అయితే విద్యారంగంలో నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈసారి గురుపూజోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు.పాఠశాల విద్యాశాఖతో పాటు ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్,గురుకుల,సంక్షేమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా గుర్తించి అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు.తరగతి గదుల్లో నిశ్శబ్దంగా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలను విద్యార్థుల ప్రగతి ద్వారా గుర్తించవచ్చని కొనియాడారు.

### సాంకేతికత మారినా గురువు స్థానం శాశ్వతం

కాలానుగుణంగా విద్యాబోధన పద్ధతుల్లో మార్పులు రావాలని కలెక్టర్ సూచించారు.గతంలో విజ్ఞానం కోసం పుస్తకాలు,గురువులపైనే ఆధారపడేవారని,ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి వచ్చిందన్నారు.కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి వచ్చినప్పటికీ విద్యార్థులను వ్యక్తిగతంగా అర్థం చేసుకుని సరైన మార్గంలో నడిపించే గురువు స్థానాన్ని ఏ సాంకేతికతా భర్తీ చేయలేదని స్పష్టం చేశారు.

### విద్యార్థుల్లో నిర్ణయాత్మక శక్తిని పెంపొందించాలి

విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలు,చదవడం,రాయడం మాత్రమే బోధించకుండా మారుతున్న సమాజంలో మంచి,చెడును గుర్తించే విచక్షణ,సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం,మానవతా విలువలను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

### విద్యారంగంలో సూర్యాపేటను అగ్రస్థానంలో నిలుపుదాం

సూర్యాపేట జిల్లా చైతన్యవంతమైన జిల్లాగా అభివర్ణించిన కలెక్టర్.. జిల్లా విద్యారంగం సరికొత్త పురోగతి దిశగా అడుగులు వేస్తోందన్నారు. నాణ్యమైన విద్యను అందించి విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులలోని స్ఫూర్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.సూర్యాపేట పేరులోని సూర్యుడిలాగే జిల్లాలోని విద్యారంగం కూడా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి వెలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్,జిల్లా సమాచార అధికారి సులోచన రాణి,ప్రాంతీయ విద్యాశాఖ అధికారులు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి

## - జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

## - 1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై విద్యార్థులు, యువత మహా నిరసన

## - దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న

## - మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు




విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. నేడు ఫీజులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని రవీంద్ర కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను



ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఖాళీల వివరాలు కూడా స్పష్టంగా లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో విడుదల చేశారని, అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1.62 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 1617 వేల ఉద్యోగాలకే పరిమితమైందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు.కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ రాజీనామా చేయాలని రోడ్లపై ర్యాలీలు చేయడం కాదని, దమ్ముంటే ఎన్నికల హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.గద్దెనెక్కి 1,000 రోజులైనా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలని ఆయన విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, పుణ్యమూర్తి లింగం,పంది హరికృష్ణ,మూడవత్ రుప్లా, చాట్ల ప్రశాంత్, కొమ్ము ఉదయ్, తరి గోవర్ధన్, బత్తుల ఆంజనేయులు, అశోక్,శివ,అనిల్,తదితరులు పాల్గొన్నారు.